
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 18 మార్చి 2026 పేజీలు : 14



2 లో..

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం..



### ఉగాది నాడు ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ
# ప్రవేశాలకు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మార్చి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):

ఉగాది రోజున ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఎంపీడీవోలను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాల ఏర్పాటుతోపాటు, ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపులు సైతం చేయాలని కలెక్టర్ చెప్పారు. శాసనసభ్యుల సమ్మతితో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పాఠశాల టాయిలెట్లు, గ్రామ సమాఖ్య భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణాలను గ్రౌండ్ చేయాలని, మొదలు పెట్టని వాటి వివరాలు సమర్పించాలన్నారు. ఏప్రిల్ 2న నిర్వహించే ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక గ్రామసభలలో ఆయా పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారుల పేర్ల జాబితా రూపొందించి ఎంపిడివోలకు పంపించాలని ,అలాగే మండల జిల్లా స్థాయి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఆయా పథకాల లబ్ధిదారుల పేర్లను గ్రామ సభలలో చదివి వినిపించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జనగణనకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ...మిగతా 2లో

2 లో..



## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన బిక్షపతి

నార్కట్ పల్లి, మార్చి 17 ( ప్రజా జ్యోతి ):

జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి నార్కట్ పల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బి వెల్లెంల,ను ఆకస్మికతనికి చేయడం జరిగినది అందులో భాగంగా పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తు ఉద్దేశించి గత సంవత్సరం కంటే మెరుగు ఉత్తీర్ణత సాధించాలని. కావున ఆ యొక్క ప్రాణాలికను పరిశీలించడం జరిగిన ది. ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు ఇవ్వ డం జరిగినది.విద్యార్థులకు జరుగుతున్న 10వ తరగతి పరీక్షలను సమర్ధవంతంగా ఎలా ఎదు రుకోవాలని, 10/10 ఎలా సాధించాలని సూచించడం జరిగినది, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మధ్యాహ్న భోజన మెనూ పాటి ంచాలని, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించడం జరిగింది.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దావతే ఇఫ్తార్ కార్యక్రమం



2 లో..



## నాగార్జున సాగర్‌లో ఎస్పీఎఫ్ 10 కె రన్ విజయం

ప్రజా పాలన ప్రగతి బాటలో
10 కిలోమీటర్ల రన్
ఉత్సాహంగా సాగిన రన్
అడుగులో అడుగు
క్రమశిక్షణతో పాల్గొన్న
ఫోర్స్ సిబ్బంది

### రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మినీ ట్రాక్టర్లు,
## కూరగాయల మినీ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

2 లో..



# నాగార్జునసాగర్ లో ఎస్పీఎఫ్ 10 కె రన్ విజయం

ప్రజా పాలన ప్రగతి బాటలో

10 కిలోమీటర్ల రన్

ఉత్సాహంగా సాగిన 10ఖ రన్

పైలాన్ నుంచి డ్యామ్ వరకు అడుగులో అడుగు

క్రమశిక్షణతో పాల్గొన్న ఫోర్స్ సిబ్బంది





నాగార్జునసాగర్,మార్చి 17 ప్రజా జ్యోతి

ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగార్జునసాగర్ పట్టణంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10 కిలోమీటర్ల రన్ అత్యంత ఉత్సాహంగా సాగింది.సాగర తీరాన సిబ్బంది చేసిన ఈ పరుగు స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా ఆదేశాల మేరకు,అసిస్టెంట్ కమాండెంట్ డి.వి.భాస్కరరావు,ఇన్స్పెక్ట ర్లు,శ్రీనివాసరావు,ప్రతాప్ నాయుడుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ పరుగును నిర్వహించారు. స్థానిక పైలాన్ పిల్లర్ వద్ద ప్రారంభమైన ఈ 10ఖ రన్,లెఫ్ట్ ఎర్త్ డ్యామ్ చివరి వరకు కొనసాగింది.సిబ్బంది అందరూ క్రమశిక్షణతో,ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్.పి.ఎఫ్ అధికారులు మాట్లాడుతూ యాక్షన్ 99 ప్రణాళికలో భాగంగా కేవలం పరుగు పందాలే కాకుండా,సమాజానికి మేలు చేసేలా ప్రతి వారం ఒక సేవా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు.సాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని పచ్చదనంతో నింపడం తోపాటు స్వచ్ఛ భారత్ లో భాగంగా ప్రాజెక్టు పరిసరాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడం.రక్తదాన శిబిరాల ఏర్పాటుతో పాటు,అనాథ పిల్లలకు,పేదలకు దుస్తులు,ఆహార పదార్థాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు ఈ పరుగులో నాగార్జునసాగర్ జెన్కో విభాగం,ప్రాజెక్టు భద్రతా విభాగం సిబ్బందితో పాటు మిర్యాలగూడకు చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ చెస్ట్ విభాగం సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం..



అనంతగిరి మార్చి 17 (ప్రజా జ్యోతి):

అనంతగిరి మండలంలోని బొజ్జగూడెం తండాలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ గుగులోతు నీలబాయి శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పశువులకు సీజన్ వారీగా టీకాలు వేయించాలన్నారు. డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్యానికి ప్రభుత్వం అందిస్తున్న మందులను, టీకాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్యా నాగమణి రవి, గ్రామ పెద్దలు, సూపర్ వైజర్ సైదులు, గూడూ శరత్, గోపాల మిత్రులు నజీర్, రవీందర్,గోపాల్ రావు, సరిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దావతే ఇఫ్తార్ కార్యక్రమం

ముస్లిం సోదరులకు పోలీస్ శాఖ తరుపున రంజాన్ శుభాకాంక్షలు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్గొండ టౌన్ మార్చి 17 (ప్రజా జ్యోతి)

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నల్లగొండ పట్టణ కేంద్రంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దావతే ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి అధికారులు ఇఫ్తార్ విందులో పాల్గొని సౌహార్ద వాతావరణాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ ఆమెర్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, పట్టణ ప్రముఖులు, ముస్లిం మత గురువులు మరియు ఇతరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. యువత తప్పుదారులు పడకుండా సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున రంజాన్ శుభాకాంక్షలుతెలియజేశారు.జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, ఐక్యతను పెంపొందించే పవిత్ర సందర్భంగా అభివర్ణించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం మత గురువులు ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమం స్నేహభావ వాతావరణంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఉగాది నాడు ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

,ఇండ్ల జాబితాను సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని, తక్షణమే గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్షించి సమస్యలున్న చోట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఎంపిడిఓల ను ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద ఆసక్తి ఉన్న లబ్ధిదారుల పేర్లను ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ సభల్లో



నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, ఈ పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు వారి ఇంటి పైన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందడమే కాకుండా, విద్యుత్ ఆదా చేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిపిఓ శంకర్ నాయక్, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మినీ ట్రాక్టర్లు, కూరగాయల మినీ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మార్చి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఉద్యాన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మినీ ట్రాక్టర్లు, కూరగాయల మినీ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉద్యాన రైతులకు సమీకృత ఉద్యాన మిషన్ కింద 40 శాతం సబ్సిడీపై 3 మినీ ట్రాక్టర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాగా జిల్లాకు 30 మినీ ట్రాక్టర్లు రాగా మొదటి విడతన ముగ్గురికి వీటిని అందజేశారు. అంతేకాక 1250 మంది ఉద్యాన రైతులకు ఒక్కొక్కటి 550/- రూపాయల విలువ చేసే 5 రకాల కూరగాయలు, ఆకుకూరల మినీ కిట్లను రైతులకు అందజేయనున్నారు. కాగా జిల్లాలోని 8 డివిజన్లోని ఉద్యాన రైతులకు అందించనున్నారు. వేసవిలో ఈ కూరగాయలు, ఆకు కూరలు పండించేందుకు రైతులకు అందించనున్నారు. రైతులు కూరగాయల మినీ కిట్లను, అలాగే మినీ ట్రాక్టర్లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మినీ ట్రాక్టర్లతో పాటు, వాటికి అవసరమైన రోటవేటర్లు, నాగళ్ల వంటివి కావాలని ఉద్యాన రైతులు జిల్లా కలెక్టర్ తో కోరగా, వచ్చే ఆర్థిక సంవత్సరం వీటిని అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, ఉద్యాన అధికారి ఆనంతరెడ్డి, తదితరులు ఉన్నారు.



# వంద పడకల ఆసుపత్రిగా మార్చి 40 కోట్ల నిధులు కేటాయించాలి

### ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి డిమాండ్

### రెండవ రోజు నిరవధిక దీక్షలకు మద్దతు



**రామన్నపేట మార్చి 17**

రామన్నపేట ఆస్పత్రిని వెంటనే వంద పడకలు మార్చి 40 కోట్ల నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక దీక్షలకు మద్దతు తెలియజేసి అనంతరం ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడివెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగత్తయ్య, మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమైనది వైద్యం అలాంటి వైద్యాన్ని అందించేందుకు రామన్నపేట ఆసుపత్రి కేంద్రంగా ఉందని చుట్టూ ఏడు మండలాలకు ఆధారంగా ఉండి సేవలందిస్తున్న రామన్నపేట ఆసుపత్రికి వెంటనే వంద పడక హాస్పిటల్ ఏర్పాటు చేసి 40 కోట్ల నిధులను కేటాయించాలి ని వారు కోరారు. ఇప్పుడు నడుస్తున్న శాసనసభ సమావేశాల్లో 40 కోట్లు నిధులు విడుదల చేయాలని వారు కోరారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం: ఎం వెంకటేష్ బాబు

**అనంతగిరి, మార్చి 17 ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ హిమబిందుకు మెమోరాండం సమర్పించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలులో



ప్రభుత్వం విఫలమైందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యారెంటీలను త్వరగా అమలు చేయకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల సతీష్, వంగవీటి శ్రీనివాసరావు, యడ్లపల్లి వెంకట నరసయ్య పాల్గొన్నారు.

# ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలి

## సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 17(ప్రజాజ్యోతి):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో ని సిఎంఆర్ షాపింగ్ మాల్ ఉద్యోగులకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రత ప్రమాదాల నివారణకు సంబంధించిన సూచనలు చేసిన సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భద్రతా అంశాల గురించి పోలీస్ శాఖ వివరించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు దీనిలో భాగంగానే రోడ్ భద్రత పట్ల అవగాహన కార్యక్రమాల ద్వారా వాహనదారులను ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు.ప్రమాదాల నివారణకు అవగాహన నియమాలు పాటించడమే ప్రధాన మార్గమని అన్నారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదని ఎక్కడపడితే అక్కడ రోడ్లు దాటకూడదని ఈ సందర్భంగా తెలిపారు.

# జీవనోపాదులను దెబ్బతీస్తున్న గ్యాస్ కొరతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నివారించాలి.

### గ్యాస్ కొరతను నివారించడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి...

### యుద్ధం వద్దు ప్రపంచశాంతి వర్ధిల్లాలని సుభాష్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన..

### సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ.

**రామన్నపేట మార్చ్ 17 ( ప్రజా జ్యోతి)**



ఈరోజు రామన్నపేటలోని సుభాష్ సెంటర్ వద్ద సిపిఐ కేంద్ర రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా అమెరికా సామ్రాజ్యవాద మొండి నిర్ణయాలకు వ్యతిరేకంగా ముందస్తు నిర్ణయాలు తీసుకోకుండా దేశ ప్రజలను అయోమయంలోకి నెట్టి గ్యాస్ ఇతర నిత్యావసర ధరలు పెరుగుటకు పరోక్షంగా కారణమైనందున నిరసనగా ఈరోజు సుభాష్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది, కేంద్ర ప్రభుత్వం యుద్ధ వాతావరణం ఏర్పడినప్పుడు ఎగుమతులు దిగుమతుల విషయంలో దేశానికి అవసరమైన పెట్రోల్ డీజిల్ గ్యాస్ దిగుమతులను ముందస్తుగానే గుర్తించి తగిన నిల్వలను ఏర్పాటు చేయకుండా దేశవ్యాప్తంగా ప్రజలను వారి జీవనోపాదులను దెబ్బ తినే విధంగా చేశారని గ్యాస్ కొరతను ముందస్తుగా గుర్తించకుండా కాలయాపన చేసి నిర్లక్ష్యంతో ప్రజలకు నానా ఇబ్బందులు సృష్టించారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ అన్నారు... అమెరికా ఇరాన్ పై చేస్తున్న దాడిని ఖండించి శాంతి వాతావరణం నెలకొనేలా చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కళ్ళెం రామచంద్రం, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంత, గంగాపురం వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య,గంగాపురం యాదయ్య ,పల్లె మల్లేశం, పర్స సుదర్శన్, ఊట్కూరు కృష్ణ, ఊట్కూరు శీను, పెండెం రవీందర్, ఏనూతుల రమేష్, కడమంచి జగన్నాథం,వీసం గాలయ్య, ఊట్కూరు శంకర్, జెల్లా అంబయ్య, శ్రావణ్ ,ఊట్కూరు శంకర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలి

### ఈద్ ముబారక్ తెలిపిన కాంటెస్టెడ్ కౌన్సిలర్ మనోజ్

### కాంటెస్టెడ్ కౌన్సిలర్ ముచ్చల మనోజ్ కుమార్

**భువనగిరి,మార్చ్ 17**

(ప్రజాజ్యోతి)భువనగిరి,పట్టణశీ లో స్థానిక ఆర్బీ నగర్ లో, 35వార్డ్ కాంటెస్టెడ్ కౌన్సిలర్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ముచ్చల మనోజ్ కుమార్,ఆధ్వర్యంలో వార్డ్ లో ని దాదాపు,60 కుటుంబాలకు తన సొంత నిధులతో రంజాన్ తోఫా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,పవిత్ర రంజాన్ మాసం లొ ముస్లిం మైనారిటీలు,కఠోర ఉప వాస దీక్షలు ఉంటారని,నెల మొత్తం దేవుడి ధ్యాస లోనే గడుపుతారని అన్నారు.ఇస్లాం,అనేది మతం కాదు శాంతి అని అన్నారు.అదే విధంగా రంజాన్,పండుగ ను పేద ధనిక తేడా లేకుండా అందరు సంతోషం గాజరుపుకోవాలని రంజాన్ తోఫా ను అందజేయడం జరిగిందని అన్నారు.అలాగే అందరికి ఈద్ ముబారక్ తెలిపారు.ఈ కార్యక్రమం లో దీపక్ ఎండీ సలీమ్ నిషత్ అఫ్రోజ్ ఇంతియాజ్ సల్మాన్ వహీద్ షఫీ చందు ఖలీల్ జుబేర్ ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థుల ప్రతిభకు అండగా నిలుస్తున్న కే.యం.పి హెల్పింగ్ హాండ్స్

**మల్లేపల్లి, మార్చి 17, (ప్రజాజ్యోతి):**

క్రీడా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు చేయూతనిస్తూ కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాలకు చెందిన క్రీడా విద్యార్థులకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందించింది. ఈ సందర్భంగా కేశ్యతండా సర్పంచ్ రమావత్ రాజు నాయక్ మాట్లాడుతూ, కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. సమాజంలో పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ వారి ప్రతిభను ప్రోత్సహించడం గొప్ప విషయమని అన్నారు. ఇటీవల ఆలిండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ది డెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 21 నుండి 23 వరకు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరగనున్న జాతీయ స్థాయి క్రీడల్లో వీరు పాల్గొననున్నారు. పేద కుటుంబాలకు చెందిన ఈ విద్యార్థులకు ఖర్చుల నిమిత్తం సహాయం అవసరమని పాఠశాల నిర్వాహకులు తెలియజేయగా, స్పందించిన కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు రూ.20 వేల చెక్కును సర్పంచ్ చేతుల మీదుగా పాఠశాల నిర్వాహకులకు అందజేశారు. సర్పంచ్ రమావత్ రాజు నాయక్ మాట్లాడుతూ, పాఠశాలకు మరియు హెల్పింగ్ హాండ్స్ సంస్థకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, పి సైదులు, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, బొడ్డుపల్లి మల్లికార్జున్, పొగాకు మల్లేష్, డబ్బు శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ కుమార్, వినోద్, సైదా నాయక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.






# నాంచారి పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సత్యనారాయణ



**ఆలేరు మార్చి 17 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నాంచారి పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా కల్లూరి సత్యనారాయణ ను మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు . అనంతరం వారు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మండల పార్టీకి కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామ కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నెమ్మని సుబ్రమణ్యం, భూమండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ట్రాఫిక్ అవగాహన డ్రైవ్

## రోడ్డు భద్రతపై నిర్లక్ష్యం ప్రాణాలను బలి తీసుకుంటుంది --- జాగ్రత్తే జీవరక్ష!

## పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని ఎస్ఐ అంజిరెడ్డి హెచ్చరిక

**కోదాడ టౌన్, మార్చి17 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోదాడ ట్రాఫిక్ పోలీసులు ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి మంగళవారం కోదాడ పట్టణంలోని మసీదు సెంటర్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు అనుభవం లేకుండా వాహనాలు నడపడం వల్ల తాము ప్రమాదాలకు గురవడమే కాకుండా, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే, వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి అవసరమైన పత్రాలను వెంట తీసుకెళ్లాలని సూచించారు. ప్రయాణ సమయంలో చుట్టూ ఉన్న పరిస్థితులను గమనిస్తూ, ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, గంట సత్యనారాయణ, నరహరి,హోంగార్డు లు శేఖర్ రెడ్డి,సైదా రాజు తదితరులు పాల్గొన్నారు.






# మార్చి 25లోపు రైతు భరోసా దరఖాస్తు చేసుకోవాలి

**నాంపల్లి, మార్చి,17(ప్రజా జ్యోతి)**



:రైతు భరోసా పథకం 2025-2026 యాసంగి సీజన్ కు సంబంధించి ఫిబ్రవరి 28లోపు భూమి రిజిస్ట్రేషన్ చేసి కొత్తగా పట్టాదారు పాస్ బుక్ లు పొందిన రైతులందరూ తహసీల్దార్ చే డిజిటల్ సంతకం చేసిన పత్రాలు ఆధార్ కార్డు, సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ , రైతు భరోసా దరఖాస్తు జిరాక్స్ పత్రాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు మార్చి 25లోపు సమర్పించాలని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ పేర్కొన్నారు. ఇప్పటికే లబ్ది పొందుతున్న రైతులు మళ్ళీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. అలాగే రైతులు ఎవరైనా బ్యాంక్ అకౌంట్ మార్చుకోవాలంటే అవకాశం ఉందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

**తుంగతుర్తి, మార్చి 17 (ప్రజా జ్యోతి):**

ఇఫ్తార్ విందులు కేవలం ఆహారాన్ని పంచుకోవడమే కాదు దానితోపాటు ప్రేమ మరియు మతసామరస్యాన్ని పంచుకోవడమే ఇఫ్తార్ విందు ముఖ్య ఉద్దేశమని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీకగా నిలుస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ముస్లింలకు ఇఫ్తార్ విందు తో పాటు రంజాన్ తోఫా అందిస్తున్నట్లు తెలిపారు. ఉపవాస దీక్షలో అందరూ కలిసి భోజనం చేయడం ద్వారా ప్రేమ ఆత్మీయత పెరుగుతాయని అన్నారు ఇది ఒక్క ముస్లిం సోదరులే కాకుండా ఇతర మతాలవారు కూడా పాల్గొనే గొప్ప సామాజిక సాంస్కృతిక సాంప్రదాయమని అన్నారు. ముస్లింలకు రంజాన్ పవిత్ర మాసం ఎంతో ముఖ్యమని వారు ఆచరించే ఉపవాస దీక్షలు ముస్లిం సోదరు లకు ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తుందని అన్నారు.



# కామ్రేడ్ పల్లేటి ఎల్లయ్య మరణం పార్టీకి తీరని లోటు



నాంపల్లి, మార్చి,17(ప్రజా జ్యోతి):మండలంలోని కేతపల్లి గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు పల్లెటి ఎల్లయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటు అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి అన్నారు. మంగళవారం మృతుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుదనబోయిన బోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, మండల కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

# భవాని నగర్‌లో అడవులను తలపిస్తున్న ఖాళీ ప్లాట్లు

**నరకప్రాయంగా మారుతున్న సామాన్యుల జీవితం!**

**19వ వార్డులో మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట**

**పొదలు, చెత్తాచెదారంతో కాలనీ**

**యజమానులకు నోటీసులు ఇవ్వడంలో అధికారులు విఫలం**

**దోమల మోతతో ప్రజల రోదన**

**డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం..**

**అంటువ్యాధుల భయం,తక్షణ చర్యలకు డిమాండ్**

**తక్షణమే స్పందించాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లకు విన్నపం**

**కోదాడ టౌన్,మార్చి17(ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు, భవాని నగర్ ప్రస్తుతం దుర్భర స్థితిలో ఉంది. ఇక్కడి ఖాళీ ప్లాట్లు ప్లాట్లులా



కాకుండా దట్టమైన అడవులను తలపిస్తున్నాయి. ఏళ్ల తరబడి ప్లాట్ల యజమానులు వాటిని పట్టించుకోకపోవడం, మున్సిపాలిటీ అధికారులు వారిపై చర్యలు తీసుకోవడంలో విఫలమవ్వడంతో భవాని నగర్ నివాసితులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ కాలనీలోని దాదాపు ప్రతి వీధిలోనూ ఖాళీ ప్లాట్లు పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలతో నిండిపోయి, విషజంతువులకు, పాములకు ఆవాసాలుగా మారాయి.అస్తవ్యస్తమైన డ్రైనేజీ,కంపు కొడుతున్న కాలనీ

భవాని నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. సరైన కాలువలు లేకపోవడం, ఉన్న కాలువలు పూడికతో నిండిపోవడంతో మురుగు నీరు సాఫీగా వెళ్లే మార్గం లేక ఖాళీ ప్లాట్లలోకి చేరుతోంది. దీనికి తోడు ప్రజలు విసిరేస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం ఆ ప్లాట్లలోనే నిలిచిపోయి కుళ్ళిపోతున్నాయి. దీంతో కాలనీ అంతటా దుర్వాసన వెదజల్లుతోంది. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఈ నిల్వ ఉన్న నీటి వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయి, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం, ఖాళీ ప్లాట్లను శుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రాథమిక బాధ్యత యజమానులదే. ఒకవేళ వారు విస్మరిస్తే, మున్సిపల్ యంత్రాంగం వారికి నోటీసులు జారీ చేసి, జరిమానా విధించి ఆ ప్లాట్లను శుభ్రం చేయించాలి. కానీ కోదాడ అధికారులు మాత్రం భవాని నగర్ విషయంలో అటుగా కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు వస్తున్నాయి. "ఇక్కడ పరిస్థితి చూస్తుంటే మేము ఊరు వదిలి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. మున్సిపాలిటీ వారు పన్నులు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ, సౌకర్యాలు కల్పించడంలో చూపడం లేదు" అని కాలనీ వాసులు ఘాటుగా విమర్శిస్తున్నారు.

**ప్రజల గోడు -- కన్నీటి గాథలు:**



బచ్చు శ్రీనివాస్ భవాని నగర్ నివాసి ఒకరు మాట్లాడుతూ, "మా ఇంటి చుట్టూ ఉన్న ప్లాట్లు అడవిలా తయారయ్యాయి. రాత్రిపూట దోమల బాధతో నిద్రపోలేకపోతున్నాం. పిల్లలు తరచూ జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. మరొక మహిళ మాట్లాడుతూ.. "డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగు నీరు నిలిచిపోతోంది. దుర్వాసన భరించలేక తలుపులు కూడా తీయలేని



పరిస్థితి నెలకొంది. మా వార్డులో ప్రాథమిక సౌకర్యాలు కరువయ్యాయి" అని వాపోయారు. తక్షణమే పరిష్కరించాల్సిన అంశాలు,మున్సిపల్ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన భవాని నగర్‌లోని ఖాళీ ప్లాట్ల యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేయాలి, ప్లాట్లలో పెరిగిన పొదలను వెంటనే తొలగించి, బ్లీచింగ్ పౌడర్ మరియు డీడీటీ చల్లాలి, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ కాలువలను వెడల్పు చేసి, మురుగు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రతి వార్డులోనూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి.వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే మున్సిపల్ చైర్‌పర్సన్ మరియు కౌన్సిలర్లు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని,కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు,జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి భవాని నగర్ ప్రజలను ఈ నరకయాతన నుండి విముక్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## జిందేశ మదర్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు



**ఆలేరు మార్చి 17 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో జిందేశా మదర్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలను మార్చి 20 తేదీన మధ్యాహ్నం 1 గంటలకు నిర్వహిస్తున్నామని దర్గా నిర్వాహకులు బి బాబు మంగళవారం ఒక ప్రకటన లో తెలుపుతూ మండల విద్యుత్ ఏఈ వెంకటేష్ కు ఆహ్వాన పత్రిక అందజేస్తూ మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సైదాపురం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ కు 83 మందిని తరలింపు



నాంపల్లి, మార్చి,17(ప్రజా జ్యోతి):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నాంపల్లి మండల ప్రజల కొరకు ఏర్పాటు చేయడం పాఠకులకు విధితమే..ఉచిత కంటి పరీక్షల్లో 243 మంది ఆపరేషన్ కు ఎంపిక కాగా, మంగళవారం నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో 83 మందిని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు హైదరాబాదులోని శంకర హాస్పిటల్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య , నాంపల్లి టౌన్ ఉప సర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, వార్డ్ సభ్యులు దోటి పరమేష్, విరమల్ల సందీప్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతలా కొండల్,వడ్లకొండ రమేష్,కోరే కిషన్, యూత్ కాంగ్రెస్ నాయకులు గాదేపాక నాగరాజు, ఛత్రపతి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేత

తుర్కపల్లి మండలం, మార్చి 17 ( ప్రజా జ్యోతి )

తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం తరఫున ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్టును ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,సర్పంచులు సోముల వెంకటేశం ,బొత్త రాములు, నాయకులు ధోనికన వెంకటేష్ యాదవ్ , బాలు యాదవ్ ,వార్డు సభ్యులు, ఆర్ ఐ జహంగీర్, సీనియర్ అసిస్టెంట్ సలీం, కార్యాలయ సిబ్బంది, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# అరెస్టులతో కార్మికుల పోరాటం ఆగదు

**– గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు మట్టపల్లి వీరబాబు**

**అనంతగిరి మార్చి 17 (ప్రజా జ్యోతి):**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని భగ్నం చేసి అనంతగిరి మండల కార్మికులను అంబర్‌పేట్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు.మండల అధ్యక్షుడు మట్టపల్లి వీరబాబు మాట్లాడుతూ ఉదయం నుంచి స్టేషన్‌లలో నిర్బంధించారని,పోలీసులతో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నారని ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో ఉద్యమాలను అణిచివేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు.ఈ




కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి నెమ్మది భాస్కర్,ఉపాధ్యక్షుడు దాసరి ఉపేందర్,ప్రధానకార్యదర్శి నెమ్మది ఉపేందర్,ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి

**ఫిట్నెస్ చార్జీలు పక్క రాష్ట్రాల మాదిరిగా 1000 రూపాయలు మాత్రమే వసూలు చేయాలి**



**కోదాడ టౌన్, మార్చి17 (ప్రజా జ్యోతి):**

ఫిట్నెస్ చార్జీల పేరిట 15 ఏళ్లు దాటిన లారీలకు రూ. 30 వేల వరకు వసూలు చేయడాన్ని నిలిపివేయాలని కోరుతూ కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలానిని కలిసి కోరారు. మంగళవారం గుడిబండ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఎం వి ఐ కార్యాలయానికి వెళ్లి హైకోర్టు స్టే ఆర్డర్ ఉత్తర్వుల కాపీని అందజేశారు. పక్క రాష్ట్రాల్లో ఉన్నట్లుగా కేవలం రూ. 1,000 మాత్రమే ఫిట్‌నెస్ ఛార్జీలు వసూలు చేయాలని వారు కోరారు. రవాణా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని నిబంధనలను సడలించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ కోదాడ అధ్యక్షుడు తునాం కృష్ణ,సెక్రటరీ యలమందల నరసయ్య, పైడిమర్రి వెంకటనారాయణ, నాగేశ్వరరావు, నరసరాజు, శ్రీను, ప్రభాకర్, కనగాల, గౌసు, జానీ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం**

**ఆలేరు మార్చి 17 ప్రజాజ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు అందజేస్తున్న రంజాన్ తోఫా కిట్టును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేశం ఆధ్వర్యంలో మంగళవారం ముస్లిం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూమండ శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఒంగల నికిత మహేందర్, వార్డు సభ్యులు సౌందర్య మహేందర్, బుగ్గ సిద్దులు, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమరయ్య, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, నాయకులు యాదగిరి ,వంగాల మల్లేష్, సిద్ధులు, నాగులు, మధు ,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోకు అదలతపై సమన్వయ సమావేశం

**ఆలేరు మార్చి 17 ప్రజాజ్యోతి**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. జయరాజు వారి సూచనలమేరకు, సంస్థ కార్యదర్శి వి. మాధవి లత ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు న్యాయవాదులు, పోలీసు యంత్రాంగముతో ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు హాలులో జాతీయ లోక్ అదాలత్ పై సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వనమా రాజు , ఉపాధ్యక్షులు టి హరికృష్ణ , కార్యదర్శి చాంద్ పాష , ట్రెసరర్ రవికుమార్, న్యాయవాదులు జుకంటి రవీందర్ , సీసా శ్రీనివాస్ గౌడ్, కె వి ప్రసాద్ మరియు ఇతర న్యాయవాదులు, ఎ పి పి ఒ పద్మజ, ఆలేరు సి.ఐ. ఏలాద్రి, మోటకొండూరు ఎస్. ఐ. అశోక్, గుండాల ఎస్. ఐ. తేజంరెడ్డి, ఆత్మకూర్ సి. ఐ. హనుమమంతు నాయక్ మరియు కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు. సమావేశంలో న్యాయమూర్తులు మాట్లాడుతూ మార్చి నెలలో 28 వ తేది శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడు జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి కృషి చేయాలని గ్రామ స్థాయిలో ప్రచారం కూడా నిర్వహించాలని, ముందస్తుగా



నోటీసులను సంబంధిత కక్షిదారులకు అందచేయాలని తెలిపి, ప్రతీ రోజు ప్రి సిట్టింగ్స్ ఏర్పాటు అయ్యాయని ఈ ప్రి సిట్టింగ్స్ ద్వారా కేసులను పరిష్కరించేదుకు వెసులుబాటు ఉందని ఈ అంశం కూడా ప్రజలకు చేరవేయాలని తెలిపి తగిన సూచనలు చేసారు.

# ఏదుల నుంచి 436 మీటర్ల వద్ద దిండి కాలువకు నీటిని సరఫరా చేయాలి

**మునుగోడు కు సాగు తాగునీరు అందించాలని డిమాండ్**

**తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు**

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 17, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం ప్రజల కోసం డిండి ఎత్తిపోతల పథకానికి ఏదుల రిజర్వాయర్ నుంచి 436 మీటర్ల ఎత్తు వద్దే నీటిని సరఫరా చేయాలని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం, గట్టుప్పల్, మర్రిగూడెం మండలాల తహసిల్దార్లకు ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా శ్రీశైలం లోని



కృష్ణా నీటి కోసం మునుగోడు నియోజకవర్గ ప్రజలు రైతాంగం ఎదురుచూస్తున్నారన్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి కాలువకు, అటు వట్టెం రిజర్వాయర్ కు 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేయాలని నిర్ణయించిందన్నారు. కానీ మహబూబ్నగర్ జిల్లా ప్రాజెక్టు ఇంజనీర్లు ఈఎంసి నీ తప్పుదారి పట్టించి దిండి కాలువకు 440 మీటర్ల ఎత్తు నుంచి నీటిని తీసుకోవాలని, వట్టెం రిజర్వాయర్ కు మాత్రం 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేయడానికి నిర్ణయించడం దారుణమన్నారు. దీనివలన డిండి కాలువలకు నీటి సరఫరా జరగదని మునుగోడు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు అన్ని వృధాగా మిగిలిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు కల్పించుకొని ప్రభుత్వం ముందుగా నిర్ణయించినట్లుగానే ఏదుల రిజర్వాయర్ నుంచి 436 మీటర్ల ఎత్తు నుంచి డిండి కాలువకు నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# జెజ్జాల రమేష్ జ్ఞాపకార్థం విద్యార్థులకు భోజన ప్లేట్స్ పంపిణీ

**చివ్వెంల మార్చి 17 (ప్రజాజ్యోతి):**

చివ్వెంల మండలం గుంజలూరు గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ లో మంగళవారం జెజ్జాల రమేష్ జ్ఞాపకార్థంగా విద్యార్థులకు భోజన ప్లేట్లను పంపిణీ చేశారు.జెజ్జాల రమేష్ కుటుంబ సభ్యులు,స్నేహితులు,గ్రామ ప్రజలు కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రమేష్ జ్ఞాపకాలు మరువలేనివని అన్నారు.రమేష్ జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్ బ సభ్యులు,ఉపాధ్యాయులు,సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ తోఫా పంపిణీ

## పేద ముస్లిం కుటుంబాలకు అండగా యూనిటీ ఆఫ్ ఉమ్మహ్

## మహిళలకు చీరల పంపిణీ చేసిన మహమ్మద్ గని

## యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ సేవా కార్యక్రమం



నాగార్జున సాగర్ మార్చి 17 ప్రజా జ్యోతి

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీలో ముస్లిం



మైనారిటీ మరియు యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు.స్థానిక మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు 30 పేద ముస్లిం కుటుంబాలకు పండుగ కానుకలను అందజేశారు.ఈ సందర్భంగా యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ ప్రతినిధులు మాట్లాడుతూ,రంజాన్ మాసం క్రమశిక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు.నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టే పేద ముస్లింలు పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలనే ఉద్దేశంతో గత రెండేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం హిల్ కాలనీ మెయిన్ బజార్‌కు చెందిన మహమ్మద్ గని 30 మంది ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి వహీద్,ఎస్ డి జానీ, ఎండి తాజుద్దీన్,ఎండి రషీద్,ఎస్ డి షబ్బీర్, ఎండి గని,ఎస్.కె సుభాని,ఎస్ కే భాష,ఎస్ డి ఇబ్రహీం,ఎంఏ నసీర్,ఎస్.కె షరీఫ్, ఎస్.కె.అస్గర్,షఫీ,జి నజీరుద్దీన్,ఎస్ డి నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విధేయతకు పట్టం.. అభివృద్ధికి బాట

- సుదీర్ఘ సేవకు గుర్తింపు.. మొగుదాల కుటుంబానికి చైర్మన్ పీఠం
- చేనేత కార్మిక నేత వినయ్‌కు వైస్ చైర్మన్ బాధ్యతలు
- మూడేళ్లలో మోడల్ మున్సిపాలిటీగా చౌటుప్పల్ అభివృద్ధి చేస్తా
- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





చౌటుప్పల్, మార్చి 17 ( ప్రజా జ్యోతి )

పార్టీ కీ కట్టుబడి పనిచేసిన కార్యకర్తలకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన నూతన పాలకమండలి అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదవులు అధికారం కోసం కాకుండా ప్రజాసేవకు ఉపయోగపడాలని పేర్కొన్నారు.గత 25 ఏళ్లుగా పార్టీకి సేవలందించిన మొగుదాల రమేష్ గౌడ్ కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం కృషికి గుర్తింపేనన్నారు. ఆయన భార్య మొగుదాల పావనికి చైర్మన్ బాధ్యతలు అప్పగించామని తెలిపారు. కార్మికుల సమస్యలపై పోరాడుతున్న కోష్క వినయ్ కుమార్‌ను వైస్ చైర్మన్‌గా ఎంపిక చేయడం పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు.మూడేళ్లలో చౌటుప్పల్‌ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మంచినీరు, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతులను ప్రాధాన్యంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించి పట్టణ రూపురేఖలను మార్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాజకీయాల్లో కులమతాలకు తావులేదని, ప్రజల కోసం పనిచేసే వారే నిజమైన నాయకులని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బత్తాయి సీజన్ కు ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న బత్తాయి మార్కెట్ ను సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ మార్చి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): రానున్న బత్తాయి సీజన్ కు ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న బత్తాయి మార్కెట్ ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఉద్యాన, మార్కెటింగ్ శాఖలెస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అయన తన చాంబర్ లో బత్తాయి మార్కెట్ పై ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో బత్తాయి పంట, బత్తాయి వెరైటీలు, ఉత్పత్తి, విస్తీర్ణం, దిగుబడులు, బత్తాయి సాగు చేస్తున్న రైతులు, బత్తాయి కొనుగోలు చేస్తున్న ట్రేడర్లు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కొండమల్లేపల్లిలో నిర్వహించిన బత్తాయి రైతుల సమావేశంలో బత్తాయి రైతులు తీసుకువచ్చిన పలు విషవలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న బత్తాయి మార్కెట్ రైతులకు అందుబాటులో లేనందున ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారస్తులు బత్తాయి రైతులను మోసం చేస్తున్నారని, బత్తాయి రైతులు సైతం మార్కెట్ సౌకర్యం కల్పించాలని సమావేశంలో గుర్తు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఏప్రిల్ ఒకటి నుండి బత్తాయి రైతులందరికీ లైసెన్స్ తీసుకునేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అవగాహన కల్పించాలని చెప్పారు. వచ్చే సీజన్లో బత్తాయిని ఇక్కడే కొనుగోలు చేసేందుకు బత్తాయి మార్కెట్ ను సిద్ధం చేయాలని చెప్పారు. అలాగే బత్తాయిని కొనుగోలు చేసేందుకు ప్రస్తుతం ఉన్న రైతు ఉత్పత్తి సంస్థ చురుకుగా పాల్గొనేలా చేయాలన్నారు. బత్తాయి మార్కెట్ అనుసంధానం తో పాటు, అవసరమైన సౌకర్యాలను కల్పించాలని, బత్తాయి కొనుగోలుకు అవసరమయ్యే పరికరాలన్నింటిని ముందే సిద్ధం చేసి ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతులు ట్రేడింగ్ లైసెన్స్ ఉన్నవారికే బత్తాయి అమ్మే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే మేలు రకం బత్తాయిని సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, ట్రేడర్ అబిద్ అలీ, ఎఫ్ పిఓ వంశీకృష్ణ తదితరులు హాజరయ్యారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దావతే ఇఫ్తార్ కార్యక్రమం

### ముస్లిం సోదరులకు పోలీస్ శాఖ తరుపున రంజాన్ శుభాకాంక్షలు

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్





నల్గొండ మార్చి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నల్లగొండ పట్టణ కేంద్రంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దావతే ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి అధికారులు ఇఫ్తార్ విందులో పాల్గొని సౌహార్ద వాతావరణాన్నిచాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ ఆమెర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, పట్టణ ప్రముఖులు, ముస్లిం మత గురువులు, ఇతరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం



ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. యువత తప్పుదారులు పడకుండా సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరఫున రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, ఐక్యతను పెంపొందించే పవిత్ర సందర్భంగా అభివర్ణించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం మత గురువులు ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమం స్నేహభావ వాతావరణంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు మరియు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకుడు జైపాల్ రెడ్డి

### కాంగ్రెస్ నాయకులే ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తే సర్పంచులు ఎందుకనీ ప్రశ్న

### సర్పంచులను అవమాన పరుస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అనుచరులు

### ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన అల్లందేవి చెరువు సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 17, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని కాంగ్రెస్ నాయకుడు జైపాల్ రెడ్డి ప్రారంభించి ఎన్నికైన సర్పంచులను అవమానిస్తున్నారని గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ విమర్శించారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారికి అల్లందేవి చెరువు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ఇందిరమ్మ ఇంటి




ప్రారంభోత్సవం పై ఫిర్యాదు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుడైన దోనూరు జైపాల్ రెడ్డి అల్లందేవి చెరువు గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారని సర్పంచ్ ఆరోపించారు. గ్రామంలో ప్రజల చేత ఎన్నికైన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ఉండగా ఇతర గ్రామం నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకుడు ఇందిరమ్మ ఇంటినీ ఎలా ప్రారంభిస్తారని నిలదీశారు. ఎమ్మెల్యే అనుచరులుగా చలామణి అవుతున్న వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడి రాజగోపాల్ రెడ్డినీ దిగజారుస్తున్నారని విమర్శించారు. ఎంపీడీవో స్పందించి ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎలికట్టే నుండి వేంబాయి గ్రామం రోడ్డు పనులు ప్రారంభం

చిట్యాల మార్చి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలంలోని ఎలికట్టే గ్రామం నుండి వేంబావి గ్రామం వరకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ అనంతరం ఆయన మాట్లాడుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రత్యేక చొరవతో ప్రారంభమయ్యాయి. గ్రామీణ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. ఈ రోడ్డు పూర్తి అయిన తర్వాత ప్రజలకు ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కు సులభంగా తీసుకువెళ్లి అవకాశం కలుగుతుంది అని తెలిపారు. ఈ రోడ్డు త్వరగా తిన పూర్తయి ఎందుకు సహకరించిన శాసనసభ్యులు వేముల విదేశానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాగర్ల యాదమ్మ యాదయ్య, ఉపసర్పంచ్ పిఆర్ ఏఈ సందీప్ రెడ్డి, మండలి శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండకింద అశోక్ రెడ్డి, కొండకింద వెంకటరెడ్డి, గోపగోని వెంకన్న, జహంగీర్, ఉయ్యాల సత్తయ్య, ఉయ్యాల వెంకటయ్య, కొండా సత్తయ్య, ఉయ్యాల కృష్ణయ్య, కొండకింది ఇంద్రారెడ్డి, ఉయ్యాల నవీన్, స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై దందా ఇక కుదరదు

### ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసుల కఠిన హెచ్చరిక




**కోదాడ టౌన్,మార్చి17 (ప్రజా జ్యోతి):**

కోదాడపట్టణంలో రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి అన్నారు. మంగళవారం ప్రధాన రహదారులపై అనధికారికంగా ఏర్పాటు చేసిన దుకాణాలు, బోర్డులు, షెడ్లు వెంటనే తొలగించాలని వ్యాపారులకు సూచించారు. ఇప్పటికే పలువురు దుకాణదారులకు నోటీసులు జారీ చేసి, స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని తెలియజేసినట్లు తెలిపారు.పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచడం అత్యవసరమైందని ఎస్ఐ పేర్కొన్నారు. రోడ్లపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల వాహనదారులు తమ వాహనాలను రహదారి మధ్యలోనే నిలిపివేస్తుండటంతో ట్రాఫిక్ సమస్యలు తీవ్రతరమవుతున్నాయని అన్నారు. దీంతో పాటు సాధారణ ప్రజలు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# మూడు ఇసుక డంపులు సీజ్....

అనంతగిరి మార్చి 17 (ప్రజాజ్యోతి) :మండలంలోని పాలవరం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మూడు ఇసుక డంపులను రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట నగేష్ గుర్తించి సీజ్ చేసినట్లు మండల తహసీల్దార్ తెలిపారు.పట్టుకున్న ఇసుక సుమారు 43 ట్రిప్పుల వరకు ఉంటుందని తెలిపారు.సీజ్ చేసిన ఇసుక డంపులను గ్రామ పంచాయితీకి అప్పగించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా తహసీల్దార్ హిమ బిందు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ అనుమతులతో ఇసుక రవాణా చేయాలని సూచించారు.



# ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిస్తే సహించేది లేదు

## ఉపాధి హామీ పథకాన్ని వి బి జి రామ్ జీ పేరును తొలగించి మహాత్మా గాంధీ పేరును పునరుద్ధరించాలి

## గుడిపాటి లక్ష్మీనరసింహ

చిట్యాల మార్చి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి): ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వము మహాత్మా గాంధీ పేరుని తొలగించి చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో చిట్యాల మండలం చిన్న కాపర్తి, బోయగుబ్బ, తాళ్ల వెల్లంల గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించి ఉద్యమ కార్యచరణ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి కేకేసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి పాల్గొని ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు. అనంతరము మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్పు చేయాలని దురుద్దేశంతో కేంద్ర ప్రభుత్వము ఇప్పటివరకు అందిస్తున్న నిధులను తగ్గిస్తూ 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్రం నిధులు ఇవ్వాలని విధానాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు కార్మికుల హక్కులను దెబ్బతీయడానికి వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పనులను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ చర్యలన్నీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే కుట్ర లో భాగం అని తెలిపారు. అప్పటి యూపీఏ ప్రభుత్వం కామన్ మినిమం ప్రోగ్రాం లో భాగంగా గ్రామీణ






ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారు. ఇప్పటికైనా విబిజిరామ్ జీ పేరును తొలగించి యధావిధిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, జిలానీ, మున్నా జాని, ఉప సర్పంచ్ బెల్లంకొండ లావణ్య, బోయగుబ్బ ఉప సర్పంచ్ బొమ్మగోని లింగస్వామి, చెరుకుపల్లి సైదులు, రఘు,పల్లపు, ప్రశాంత్, పొలిమేర దశరథ, వరికుప్పల చిరంజీవి, రూపని గణేష్, మెట్టు వెంకటేశం, రత్నారెడ్డి ఎట్టయ్య అంతటి రాము గురిజ గోపమ్మ, నకిరేకంటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కేసులు తప్పవు...

- అక్రమ కట్టడాన్ని అడ్డుకున్న రెవిన్యూ అధికారులు



హాలియా,మార్చి17(ప్రజా జ్యోతి)

ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను ఏర్పాటు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని రెవిన్యూ అధికారులు హెచ్చరించారు.మంగళవారం హాలియా పట్టణంలో నిర్మల పాఠశాల సమీపంలో సర్వేనెంబర్ 31, 32 లో గల ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమ కట్టడాలను ఏర్పాటు చేస్తుండగా రెవిన్యూ అధికారులు అడ్డుకొని ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు చేపట్టడం నిషేధమని తెలిపారు. నిబంధనలు అధిగమిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ పరిపాలనలో సర్వేనెంబర్ 31,32 గల ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మార్చి అమ్ముకున్న విషయం పై స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో రెవిన్యూ డివిజనల్ అధికారులు అట్టి భూమిపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని స్థానిక రెవిన్యూ అధికారులను ఆదేశించారు.దీంతో స్థానిక అనుముల మండల రెవిన్యూ అధికారులు అక్రమంగా నిర్మాణం చేపడుతున్న ఇంటిని అడ్డుకున్నారు.ఇదిలా ఉండగా గతంలో ప్రభుత్వ భూములను నకిలీ లింక్ డాక్యుమెంట్లు రెవెన్యూ అధికారుల ఫోర్జరీ సంతకాలతో ప్లాట్ల విక్రయాలు జరిగినట్లుగా స్థానిక రెవిన్యూ అధికారులకు ఫిర్యాదులు సైతం అందాయి.ఇట్టి విషయం పై ఆర్ ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణం పై సంబంధిత వ్యక్తులను ఒరిజినల్ ధ్రువపత్రాలు సమర్పించాలని కోరామని పేర్కొన్నారు.

# సమాచార హక్కు రక్షణ చట్టం ఐదవ రాష్ట్ర మహాసభ ను విజయవంతం చేయండి

మఠంపల్లి మార్చి 17 (ప్రజా జ్యోతి)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న సమాచార హక్కు రక్షణ చట్టం-2005,5వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్



పిలుపునిచ్చారు. మఠంపల్లి మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ పోస్టల్ ఆవిష్కరణ ను స్థానిక నాయకుల ఆధ్వర్యంలో చేయడం జరిగింది.ఈనెల 24 వ తారీకు మఠంపల్లి మండల కేంద్రంలో జరగబోతున్న సమాచార హక్కు రక్షణ చట్టం 5వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని,ప్రతి ఒక్కరు కూడా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా సమాచారం హక్కు రక్షణ చట్టం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ప్రతి పౌరుడు ప్రభుత్వ సంస్థలలో సమాచారాన్ని అడిగి తెలుసుకోవడం తన బాధ్యత విధి అని ఆయన అన్నారు.(

# పేదల పెళ్లిళ్లకు అండగా 'కళ్యాణ లక్ష్మి'

- ఆడబిడ్డల వివాహ భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, మార్చి 17 (ప్రజా జ్యోతి):

పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం భారంగా మారకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రం ఆవరణలో నిర్వహించిన 'కళ్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో ఆడపిల్లల పెళ్లి కోసం కుటుంబాలు అప్పుల పాలయ్యే పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న రూ.1,00,116 ఆర్థిక సాయం వారికి కొండంత భరోసా ఇస్తోందన్నారు. ఇది కేవలం చెక్కు మాత్రమే కాదని, కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న నమ్మకమని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో వెనుకడుగు ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 17(ప్రజాజ్యోతి):మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.మంగళవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ మదీనా మసీద్ వద్ద ముస్లింలకు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్ర మాసమన్నారు.రంజాన్ మాసంలో ముస్లింలు సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని రోజా విరమించే సాయంత్రపు భోజనాన్ని ఇఫ్తార్ విందు అంటారని,ఇది ఖర్జూరాలు,నీరు లేదా పండ్లతో మొదలై సాంప్రదాయ వంటకాలతో కూడిన రుచికరమైన విందుగా మారుతుందన్నారు.కుటుంబ సభ్యులు,స్నేహితులు సమాజంతో కలిసి భోజనం చేయడం,పరస్పర స్నేహభావం,ఐక్యతను పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, కౌన్సిలర్ జహీర్, పి ఆర్ టి యు నాయకులు బోలికొండ కోటయ్య, కందుకూరి శివశంకర్, పప్పు వీరబాబు, చింతరెడ్డి రామలింగారెడ్డి, కొనతం వెంకటరెడ్డి, రాపర్తి వీరేష్, దండుగుల ఎల్లయ్య, అల్లరి సత్యనారాయణ, శంకర్ ప్రసాద్,ఎంఈఓ సలీం షరీఫ్,జమాల్ షరీఫ్, కలీం అహ్మద్ ఖాన్, షేక్ బషీర్,జహీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 23 నుంచి 2 విడతలుగా వార్డు సభ్యులకు శిక్షణ : ఎంపీఓ కిషన్

**రాజాపేట, మార్చి 17 (ప్రజా జ్యోతి )**

ఈనెల 23వ తేదీ నుండి రాజపేట మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులకు రెండు గ్రూపులు విభజించి ఐదు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీ ఓ ఆవుల కిషన్ చెప్పారు. మంగళవారం ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ రాజాపేట ఎంపీడీవో కార్యాలయం లోని సమావేశ మందిరంలో 206 మంది వార్డు సభ్యులకు శిక్షణ ఉంటుందన్నారు. 103 మందికి చొప్పున రెండు గ్రూపులుగా విభజించి ఐదు రోజుల శిక్షణ ఉంటుందన్నారు.

# జన్మదినం సందర్భంగా ఆలయంలో కూతురు లింగం ప్రత్యేక పూజలు

**రాజాపేట, మార్చి 17 ప్రభాతవార్త**



రాజాపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచి మాజీ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, ఎస్సీ సెల్ నాయకులు కూతురు లింగం జన్మదినం సందర్భంగా మంగళవారం రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామార్చనలు చేసి తీర్థ ప్రసాద వితరణ శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కారం చేసి ఆశీర్వదించారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్ జన్మదిన శుభాకాంక్షలు చెప్పి చేనేత శాలువాతో సత్కరించి మిఠాయి అందజేశారు. సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు మండల జర్నలిస్టుల పురం అధ్యక్షులు ఉప్పల రమేష్, పెంట రమేష్ పలువురు నాయకులు కూతురు లింగం కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

## బిఆర్ఎస్ నాయకురాలు. రాజాపేట గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు చెల్మిడి రేవతివెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

రాజాపేట,మార్చ్ 17 (ప్రజాజ్యోతి)రాజాపేట పట్టణంలోని ముస్లిం ల ఆరాధ్య ప్రార్ధన మందిరమైన మాజిదు లో. ముస్లిం లకు పవిత్ర మాసమైనా రంజాన్ సందర్బంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును బిఆర్ఎస్ నాయకురాలు. రాజాపేట గ్రామ సభ్యులు చెల్మిడి రేవతివెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ,తిరుమలేష్ ఎర్ర గోకుల జశ్వంత్. కాకర్ల ఉపేందర్. బెడిదే వీరేశం . గొల్లపల్లి సాయి. ఎండి ఉస్మాన్. ఎండి గోరోమియా. ఎండి తాయబల్లి. మహమ్మద్ మద్దుం . ఎండి జాంగిర్. ఎండి హైమద్. ఎండి కాజా తదితరులు పాల్గొన్నారు.



# గుడుగుంట్లపాలెం గ్రామంలో ప్రగతి ప్రణాళిక కార్యక్రమం...

**పాలకవీడు, మర్చి 17(ప్రజా జ్యోతి ):**



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్షణ అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాశీ అని పాలకీడు ఎస్సై కోటేష్ తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం రోజు మండల పరిధిలోని గుడుగుంట్ల పాలెం గ్రామంలో సామాజిక భద్రత పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పౌరులు చట్టానికి లోబడి నేర్చుకోవాలని క్షణికావేశాలకు వెళ్లి గొడవలు పెట్టుకుని కేసుల పాలు కావద్దని కోరారు. గ్రామాల్లో కేసులు నమోదైతే అభివృద్ధి పథంలో నడవదని తెలిపారు. గ్రామ ప్రజలు ఆదర్శవంతంగా ఉంటూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని వాహనాలు అతివేగం నడపకూడదని అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదు అని సూచించారు పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలకు గురవుతారని హెచ్చరించారు. అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోవద్దని అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ ద్వారా గాని సోషల్ మీడియా ద్వారా గాని వ్యక్తిగత వివరాలు అడిగిన డబ్బులు పంపమని కోరిన ఇలాంటివి చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పీ

**పెండింగ్ ఫైల్స్, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక ఆదేశాలు**

**కోదాడ టౌన్,మార్చి17 (ప్రజా జ్యోతి):**





సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ మంగళవారం కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరుపై సమీక్ష జరిపారు. పెండింగ్ ఫైల్స్‌పై దృష్టి: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెండింగ్ ఫైల్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు. కేసులు నిల్వ ఉండకుండా సమయానికి చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుదారుల సమస్యలపై తక్షణమే స్పందించడం పోలీసుల కనీస బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలపై ఎస్పీ ప్రత్యేకంగా చర్చించారు. ట్రాఫిక్ నిర్వహణకు సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, రోడ్లపై వ్యాపారుల ఆక్రమణలు తొలగించేందుకు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలు: రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, సామాజిక భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**పండుగల వేళ అప్రమత్తత:**

రాబోయే రంజాన్, ఉగాది పండుగల సందర్భంగా ప్రజలు మతాలకతీతంగా, సౌహార్ద వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ శివశంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐలు సుధీర్ కుమార్, చిన్న మాల్సూర్, ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని తాశీల్దార్ కి వినతి

**పాలకవీడు, మర్చి 17(ప్రజా జ్యోతి ):**

బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి సూచనల మేరకు మంగళవారం రోజున పాలకీడు మండల రెవెన్యూ అధికారి కమలాకర్ కి వినతి పత్రం బిజెపి పాలక వీడు మండల పార్టీ అధ్యక్షులు రమావత్ నరి నాయక్ ఆధ్వర్యంలో అందించడం జరిగినది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీని అమలు చేయక ప్రజలకు మోసం చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, మండల స్థానిక సమస్యలను కూడా మీ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బిజెపి పాలక వీడు మండల శాఖ తరపున వినతి పత్రం అందించడం జరిగినది. వృద్ధాప్య,వితంతు, దివ్యాంగులకు ప్రభుత్వము అందించే ఆసరా పింఛన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదు, మండలంలో దరాకస్తులు చేసుకున్న అనేకమంది వృద్ధులు వికలాంగులు, ఒంటరి మహిళలకు ఇప్పటికీ పింఛన్లు మంజూరు కాలేదు. అర్హులైన అభ్యర్థులందరికీ దరాకస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నాము. పేదలకు ప్రభుత్వము ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇల్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాము. పై సమస్యలపై ప్రభుత్వము తక్షణమే స్పందించి మండల పరిధిలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని మనవి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు కుందూరు మట్టారెడ్డి, పాలక వీడు బిజెపి 3వా వార్డు మెంబర్ కొండ నాగమణి శ్రీనివాస్, కల్మెట్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు భుఖ్య ప్రకాష్ నాయక్, మండల నాయకులు కాటంరాజు, లావుడియా రమేష్ నాయక్, మగతా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రత్యేక ఇఫ్తార్ విందు

హాలియా,మార్చి17(ప్రజా జ్యోతి)

రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో సర్పంచ్ కందుల మదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి హాజరయ్యారు.ఇఫ్తార్ విందులో



పాల్గొని ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అర్హులకు అందజేస్తుందన్నారు.నిరుపేద ముస్లింలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రామారావు,మాజీ సర్పంచ్ సాంబయ్య,నకిరేకంటి సైదులు మాదిగ,సర్దార్ నాయక్, కిరణ్,ఎడవల్లి రాంబాబు,అక్తర్, చాందు,నబీ,రహీం,ఇస్మాయిల్, జహంగీర్,చన్ను,ఉస్మాన్,శంకర్ మల్లయ్య,గౌతమ్,అప్పారావు శేషగిరి,సీతారామయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు, 22 ఏ జీవో రద్దు చేయాలని ధర్నా

రాజాపేట, మార్చి 17 (ప్రజా జ్యోతి ) ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ 22 ఏ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం రాజపేట తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజపేట సర్పంచ్ కోయ మధు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకీరు రాజేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హర్మూజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలు

## ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించిన ఆస్ట్రేలియా

## సంయమనం పాటించాలన్న జపాన్

న్యూఢిల్లీ,

హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అభ్యర్థనను మిత్ర దేశాలు తిరస్కరించాయి. ప్రస్తుతానికి తమకు ఆ ఆలోచన లేదని తేల్చి చెప్పాయి. ట్రంప్ అభ్యర్థనను ఆస్ట్రేలియా తోసి పుచ్చింది. తాము యుద్ధ నౌకలను పంపబోమని స్పష్టం చేసింది. 'ఆ జలసంధి ఎంత కీలకమో మాకు తెలుసు. కానీ అక్కడకు మేము యుద్ధ నౌకలను పంపబోము. అసలు యుద్ధ నౌకల కోసం మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. మేము ఈ విషయంలో జోక్యం చేసుకోలేదు' అని ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ చెప్పారు. ట్రంప్ అభ్యర్థనపై జపాన్ ఆచితూచి స్పందించింది. ఈ విషయంలో సంయమనం అవసరమని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో తాము మేరిటైమ్ చర్యల గురించి ఆలోచించట్లేదని పేర్కొంది. ఇతర ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించినట్లు తెలిపింది. అమెరికాతో మరిన్ని చర్చల తరువాత ఈ విషయంలో ఒక నిర్ణయానికి వస్తామని దక్షిణ కొరియా పేర్కొంది. సమగ్ర సమీక్ష తరువాత ఈ విషయంలో ముందడుగు వేస్తామని వెల్లడించింది. బ్రిటన్ కూడా ఈ విషయమై ఆచితూచి స్పందించింది. యుద్ధ నౌకలను పంపించే విషయంలో ట్రంప్‌తో చర్చిస్తున్నామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో కూడా చర్చించినట్లు తెలిపారు. సోమవారం జరగనున్న సమావేశంలో మరోసారి ఈ విషయమై చర్చిస్తామని అన్నారు.హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపించాలని పలు దేశాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం అభ్యర్థించిన విషయం తెలిసిందే. తమ పరిధిలోని ప్రాంతాన్ని ఆయా దేశాలు రక్షించుకోవాలని అన్నారు. ఇంధన అవసరాల కోసం హోర్ముజ్ జలసంధిపై అమెరికా అంతగా ఆధారపడలేదని అన్నారు. ఇతర దేశాలకే ఆ అవసరం ఎక్కువని కామెంట్ చేశారు. ఈ సందర్భంగా చైనా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. చైనా దిగుమతుల్లో అధిక శాతం హోర్ముజ్ మీదుగానే వెళుతున్నాయని అన్నారు. అయితే, హోర్ముజ్ జలసంధిని తెరిపించే ప్రయత్నాల్లో చైనా భాగం అవుతుందా? లేదా? అనే విషయంపై ఆయన స్పందించేందుకు నిరాకరించారు.

# గల్ఫ్ యుద్ధం వేళ చైనా దూకుడు

## తైవాన్ దిశగా యుద్ధనౌకలు, విమానాల మోహరింపు

తైపీ,

గల్ఫ్ యుద్ధంతో అంతా అటువైపు దృష్టి పెట్టగా చైనా మరోమారు తైవాన్‌పై దృష్టి సారించింది. గత రెండు వారాలుగా కొంత నిశ్శబ్దంగా ఉన్న చైనా సైన్యం.. మళ్ళీ తైవాన్ సరిహద్దుల్లో తన ప్రాబల్యాన్ని చాటుకోవడం మొదలుపెట్టింది. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, గత 24 గంటల్లో భారీ సంఖ్యలో , నౌకలు చైనా యుద్ధ విమానాలు తైవాన్ గగనతలంలోకి ప్రవేశించాయి. కాగా, ఫిబ్రవరి 27 నుండి మార్చి 13 వరకు తైవాన్ సరిహద్దుల్లోకి చైనా యుద్ధ విమానాల రాక గణనీయంగా తగ్గింది. సాధారణంగా ప్రతిరోజూ పదుల సంఖ్యలో విమానాలను పంపే చైనా, ఈ 16 రోజుల కాలంలో కేవలం 7 విమానాలను మాత్రమే పంపింది. అయితే, ఈ ఆకస్మిక విరామానికి కారణమేంటో రక్షణ నిపుణులకు సైతం అంతుచిక్కలేదు. కానీ, ఆదివారంనుండి చైనా మళ్ళీ తన దూకుడును పెంచింది. తైవాన్ చుట్టూ సుమారు 26 చైనా సైనిక విమానాలను గుర్తించారు. వీటిలో 16 విమానాలు తైవాన్ నైరుతి ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్ లోకి ప్రవేశించాయి. విమానాలతో పాటు 7 చైనా యుద్ధ నౌకలు కూడా తైవాన్ సముద్ర తీరానికి సమీపంలో చక్కర్లు కొడుతున్నాయి. ఫిబ్రవరి 25న 30 విమానాలు వచ్చిన తర్వాత, మళ్ళీ ఈ స్థాయిలో విమానాలు రావడం ఇదే తొలిసారి. ఇలాఉండగా, మార్చి 31న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఇక, చైనా విమానాలు లేని సమయంలో కూడా వారి యుద్ధ నౌకలు సముద్రంలోనే ఉన్నాయని తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ స్పష్టం చేశారు. చైనా నుండి ముప్పు ఏమాత్రం తగ్గలేదని.. తాము నిరంతరం అప్రమత్తంగానే ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

# భారీగా పెరిగిన ముడి చమురు ధరలు

న్యూఢిల్లీ,

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్లలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇంధన రవాణాకు అంతరాయం కలుగుతున్న కారణంగా ముడిచమురు ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్,అమెరికాలు దాడులు కొనసాగించడం తో ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ చమురు ధరలు మరోసారి 100 డాలర్లను దాటాయి. బ్యారెల్ ధర 106 డాలర్లకు చేరుకోగా,ధర సుమారు 2.6 శాతం పెరిగి 101 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇరాన్‌పై దాడులు ప్రారంభమైన తర్వాత చమురు మార్కెట్లలో గణనీయమైన పెరుగుదల నమోదై, ధరలు దాదాపు 40 శాతం వరకు పెరిగి 2022 తర్వాతి గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇంధన రవాణా భద్రతను కాపాడేందుకు ప్రపంచ దేశాలు కలిసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వివిధ దేశాలతో చర్చలు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం 9:43 గంటల సమయానికి 330 పాయింట్లు పెరిగి 74,894 వద్ద ఉండగా, 50 106 పాయింట్లు లాభపడి 23,257 వద్ద ట్రేడవుతోంది. గత వారం భారీ పతనం తర్వాత కనిష్ఠ స్థాయిల వద్ద మదుపర్లు కొనుగోళ్లు ప్రారంభించడంతో మార్కెట్లు కొంత కోలుకున్నాయి. షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

# కటక్ ఆస్పత్రిలో దారుణం

## ఐసియులో చెలరేగిన మంటలు

## పదిమంది రోగుల దుర్మరణం

భువనేశ్వర్,

ఒడిషాలోని కటక్ ఆస్పత్రి ఐసీయూలో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రోగులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకువెళ్లే క్రమంలో పలువురు సిబ్బందికి కూడా కాలిన గాయాలయ్యాయి. ఒడిశాలోని కటక్ సిటీ లోగల ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కటక్‌లోని ఎస్‌సీబీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ట్రామా కేర్ విభాగం ఐసీయూలో ఆదివారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది రోగులు దుర్మరణం పాలయ్యారు. మరో 11 మందికి గాయాలయ్యాయి. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు సీఎం ప్రకటించారు. అదేవిధంగా ఈ అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ తెల్లవారుజామున 2.30 నుంచి 3.00 గంటల మధ్య సమయంలో ప్రమాదం జరిగిందని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. మంటలు చెలరేగగానే తాము రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేశామని తెలిపారు. ఘటన సమయంలో ఐసీయూలో ఆ పక్కన ఉన్న వార్డులో మొత్తం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నారని, వారిని తరలిస్తుండగా అప్పటికే ఏడుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని, మరో ముగ్గురు తరలించే క్రమంలో మృతిచెందారని ఐసీయూ సిబ్బంది వెల్లడించారు.